## బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్సీ కవిత లేఖ



బీఆర్ఎస్ నాయకుడు కల్యాణ్ నాయక్

చిక్కడ పల్లి, మే 24: బీఆర్ఎస్ పార్టీ బలో పేతం కోసమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారని, దీనిపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని సేవాలాల్ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, డివిజన్ సీనియర్ నాయకుడు కళ్యాణ్ నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని సేవాలాల్ సేన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడూరు. ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పటిష్టత కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఉన్నారు. నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశ్నిస్తున్నారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ విషయం లో, అసెంబ్లీలో అంబేద్కర్ విగ్ర హ విషయంలో, బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు విషయంలో, ఇలా అనేక వి షయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీని ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారని అన్నా రు. ప్రభుత్వంపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను డైవర్షన్ కోసమే లేఖపై ఈ విధంగా సత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.. బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ జాగృతి ఎస్టీ సెల్ విభాగం నాయకులు దేవేందర్ నాయక్, బాలాజీ నాయక్, శివ నాయక్ , హోబా నాయక్, ప్రేమ్ కుమార్, నందు నాయక్ పాల్గొన్నారు.

### బస్ షెల్టర్ పనుల పరిశీలన..



చిలకలగూడ డివిజన్ పరిధిలో జరుగుతున్న బస్‌స్టాప్ షెల్టర్ పనులను శనివారం పరిశీలిస్తున్న స్థానిక కార్పొరేటర్ హేమ, తదితరులు – సికింద్రాబాద్, మే 24

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



పైప్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

కవాడిగూడ, మే 24 : ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైనేజీ, కలుషిత నీటి సమస్యల పరిష్కరానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. భోలక్‌పూర్ డివిజన్ పరిధిలోని బొంతలబస్తీలో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను వాటర్‌వర్క్స్, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలసి ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన పైప్‌లైన్ల ఏర్పాటుతో దశాబ్దాలుగా స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య తీరనుందని చెప్పారు. డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులు సమన్వయం తో వ్యవహరించి అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, పార్టీ భోలక్‌పూర్ ఇన్‌చార్జి దీన్‌దయాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు మహ్మద్‌అలీ, శంకర్‌గౌడ్, ఉమాకాంత్, సాయికుమార్, కృష్ణ, నర్సింగ్‌రావు, సునీ ల్, వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్, జీహెచ్‌ఎంసీ ఏఈ సుభాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దాసు, నా యక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

ముషీరాబాద్, మే 24 : ముషీరాబాద్ నియోజకవర్గం, అడిక్‌మెట్ ఫ్లై ఓవర్ వద్ద ముస్లిం శ్మశాన వాటికలో రూ .14 లక్షల వ్యయంతో చేపట్టిన వాజు ఖానా, గుసుల్ ఖానాను స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్మశాన వాటికలో మౌలిక స దుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని శ్మశాన వాటికల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షుడు బల్ల శ్రీనివాస్ రెడ్డి, చిట్టి, యూనిస్, జాంగీర్ భాయ్, అబ్బు, మాధవ్, మోహమద్, సురేందర్, రాజు, అహ్మద్, ఇమామ్, జిలానీ, అజాం, సిద్ధిక్, ఖలిద, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, మే 24 : సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలోని మొత్తం 44 మంది లబ్ధిదారుల్లో 26 మందికి కల్యాణ లక్ష్మి, 18 మందికి షాదీముబారక్ ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇప్పటికే లబ్ధిపొందినవారు తమ పరిసరాల్లో అర్హులైనవారు ఉంటే వారికి అవగాహన కల్పించాలని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరిగేలా అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహేశ్వరి, కుర్మ హేమలత, తహసీల్దార్ పాండునాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ , ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష‌న్ రాజు, నాయకులు శ్రీహరి, కిశోర్, ఏసూరి మహేశ్, నరేందర్, నాగులు, ఆరీఫ్, ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, శేఖర్, మహేశ్, లక్ష్మీపతి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన చిన్నారుల సమ్మర్ క్యాంప్

సికింద్రాబాద్, మే 24: వారాసిగూడ, ఇందిరానగర్ కమ్యూనిటీహాల్లో నేతాజీ రెయిన్‌బో కమ్యూనిటీ లర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిబిరం శనివారం సాయంత్రం ముగిసింది. ఈ శిబిరం ప్రారంభమైన నెల రోజులనుంచి ఈ లర్నింగ్ సెంటర్లో పిల్లలందరూ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్యాన్స్ ప్రదర్శనలు, పాటలతో సమ్మర్ క్యాంపు ముగిసింది. అలాగే ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు రెయిన్‌బో హోమ్స్ కమ్యూనిటీ లర్నింగ్ సెంటర్ తరపున బహుమతులు అందజేశారు. ఈ ప్రోగ్రాంలో ముషీరాబాద్ హోం ప్రాజెక్టు ఇన్‌చార్జి నమ్రత జైస్వాల్, ఫైనాన్స్ కోఆర్డినేటర్ ఉదయ రాణి, ఫ్యామిలీ బేస్డ్ కేర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కళావతి, రాజు, లర్నింగ్ సెంటర్ సిబ్బంది ఝాన్సీ, మౌనిక, మంజుల, వాలంటీర్ మనిషా, ఫ్యామిలీ బేస్డ్ కేర్ ప్రోగ్రాం పేరెంట్స్ , పిల్లలు పాల్గొన్నారు.





సమ్మర్ క్యాంపులో చిన్నారుల ఆటపాట (ఇన్‌సెట్‌లో) పెయింటిగ్స్ వేస్తున్న దృశ్యం

## పూర్యోపాల్ ఐటీ
## బాధితులకు న్యాయం చేయాలి

### నిరుద్యోగులను దోచుకుంటున్న నకిలీ ఐటీ కంపెనీలను మూసివేయాలి

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

కవాడిగూడ, మే 24: బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు తగిన న్యాయం చేయాలని తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ప్యూరోపాల్ ఐటీ సం స్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలని, నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బాధిత నిరుద్యోగులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం దిడ్డి సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఉన్నాయని.. తమ వద్ద శిక్షణ పొందితే ఆయా సంస్థల్లో జాబ్ గ్యారెంటీ అని నిరుద్యోగులను ఆకర్శిస్తూ మాదాపూర్‌లోని స్కిల్ హబ్ జాబ్ కన్సల్టెన్సీ గచ్చిబౌలిలోని ప్యూరోపాల్ ఐటీ సొల్యూషన్స్‌లో ఉ ద్యోగాలు ఇప్పించారన్నారు. ఇందు కోసం ఒక్కొక్కరి నుంచి సెక్యూరిటీ డిపాజిట్ కింద రెండు లక్షలు తీసుకున్నారని తెలిపారు. చేరి న రెండు నెలలకే కంపెనీ జీతాలు కూడా ఇవ్వకుండా బోర్డు తిప్పేసిందన్నారు. దీంతో దాదాపు రెండు వందల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని అన్నారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేసన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లే కుండా పోయిందన్నారు. నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీలు, కంపెనీలు డబ్బులు వసూలు చేస్తూ తప్పుడు హామీలతో అనేక మంది అవకాశాలను దెబ్బతీస్తున్నాయని అన్నారు. పోలీసులు నిఘా పెంచి మోసాలకు పాల్పడుతు న్న నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అ ధర్నాలో ఆప్ నాయకులు విజయ్ ముల్లంగి, బుర్ర రా ములు గౌడ్, డాక్టర్ లక్ష్య నాయుడు, బాబుల్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, అజీమ్‌బేగ్, షాబాజ్, అజీమ్‌బేగం, లియాకత్ ఖాన్, హేమ జిల్లోజు, మదన్‌లాల్, నాగేశ్వరరావు, దర్శనం రమేష్, అబ్బాస్, జిషాన్, రామస్వామి, తదితర బాధితులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ఇందిరా రమణ రిటైర్మెంట్ సందర్భంగా సన్మానిస్తున్న సహ ఉద్యోగులు

## గాంధీ నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ పదవీ విరమణ

బన్సీలాల్ పేట్, మే 24 : గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ఇందిరా రమణ పదవీ విరమణ సందర్భంగా శనివారం గాంధీ వైద్య కళాశాల ఆలుమ్ని హాల్ లో సహచర ఉద్యోగులు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. 39 ఏళ్లపాటు నర్సుగా, ట్యూటర్‌గా, ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఇందిరా రమణ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇందిరా రమణితోపాటు ఆమె తండ్రి శ్రీరామచంద్రమూర్తిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ట్యూటర్లు ఉమాదేవి, వెంకటమ్మ, ఎస్తేర్ రాణి, అరుణ, విద్యావతి, ప్రభావతి, అంజలి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రతాపరెడ్డికి నివాళి



గాంధీ మెడికల్ కాలేజ్ ఆలుమ్ని అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ప్రతాప్ రెడ్డి వర్ధంతి సంబదర్భంగా శనివారం అసోసియేషన్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్ లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ ఏవీ రత్నం, డాక్టర్ పర్వతారెడ్డి, ఇతర అసోసియేషన్ సభ్యులు – బన్సీలాల్ పేట్, మే 24

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. శనివారం విజయపురి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ సజాత, జలమండలి అధికారులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు. – అడ్డగుట్ట, మే 26

## ఓయూలో బ్యాక్‌లాగ్స్ విద్యార్థులకు వన్ టైం అవకాశం

సికింద్రాబాద్, మే 24: ఓయూలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యు చదివి బ్యాక్ లాగ్స్ ఉన్న విద్యార్థులకు వన్ టైం అవకాశం ఇస్తూ పరీక్షల విభాగం నిర్ణయం తీసుకుంది. 2000 నుంచి 2015 మధ్య చదివిన వారికి ఈ అవకాశం వర్తిస్తుందని కంట్రోలర్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఇయర్ వైస్ స్కీమ్ కింద 2000 నుంచి 2015 మధ్య చదివి ఫెయిల్ అయిన విద్యార్థులు ... తిరిగి పరీక్షలు రాసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. నిర్దేశిత రుసుం చెల్లించి జులైలో జరిగే పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు. విద్యార్థులు చదివిన కాలం చివరి సంవత్సరం సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. బ్యాక్ లాగ్ పరీక్షలు రాసే విద్యార్థులు జూన్ 19 వరకు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చు. 500 ఆలస్య రుసుంతో జూన్ 20 నుంచి 24 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. ఆయా కళాశాలల నుంచి వచ్చే ఫీజులు కళాశాలల ద్వారా జూన్ 25 సాయంత్రం 5 గంటల వరకు ఓ యూ పరీక్షల విభాగానికి ఆన్‌లైన్ ద్వారా సమర్పించు. ఫీజు వివరాల కోసం www. osmania.ac.inలో చూడవచ్చు.

## అభివృద్ధిని కాంక్షించే ప్యానల్‌ను గెలిపించండి

### లాలాగూడ వర్క్‌షాప్ రైల్వే కార్మికులు

అడ్డగుట్ట, మే 24: దశాబ్ద కాలంపైగా ఏకధాటిగా ఉన్న కమిటీ ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్‌కు సంబంధించి ఎలాంటి అభివృద్ధి జరగలేదని లాలాగూడ వర్క్‌షాప్‌కు చెందిన రైల్వే కార్మికులు అన్నారు. శనివారం లాలాగూడ వర్క్ షాప్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... సౌత్ లాలాగూడలోని రైల్వే సీనియర్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు సంవత్సరాల తర్వాత జరుగుతుండడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన ఎన్నికలను ఒక వ్యక్తి తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికలు జరగకుండా 13 సంవత్సరాలు ఆపాడని ఆరోపించారు. ఇదివరకు కొనసాగిన ఎస్‌సీఆర్ ఈఎస్ ప్యానల్ సభ్యుడు అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదని పేర్కొన్నారు. కావున సోమవారం జరిగే సీనియర్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల్లో అటువంటి వారికి తిరిగి అవకాశం కల్పించకుండా జవాబుదారితనంతో వ్యవహరించే వ్యక్తులను కార్మికులు ఎన్నుకోవాలని కోరారు.

# నీటి సమస్య పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే శ్రీ గణేశ్



కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నీటి సరఫరాపై చర్చిస్తున్న హైదరాబాద్ వాటర్ వర్స్ ఎండీ అశోక్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గణేశ్, సీఈవో మధుకర్ నాయక్, అధికారులు

బొల్లారం, మే 24: కంటోన్మెంట్‌లో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ తెలిపారు. శనివారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నీటి సరఫరా, నీటి నిలువ సామర్థ్యంపై హైదరాబాద్ వాటర్‌వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గణేశ్, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, బోర్డు నీటి విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకంగా 1 ఎంజీడీ సామర్థ్యం నీటిని ఎలా నిల్వ చేయాలి, ఏ విధంగా సరఫరా చేయాలనే అంశంపై కూలంకుషంగా చర్చించినట్లుగా వెల్లడించారు. కంటోన్మెంట్లో నీటిని నిల్వ చేసుకోవడానికి కావలసిన వసతులు పూర్తిస్థాయిలో లేనందున, స్థలం కేటాయిస్తే ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులు, పంప్‌హౌస్‌లు అవసరమైతే రిజర్వాయర్లు నిర్మించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. అదే విధంగా మడ్‌ఫోర్ట్ ధోబీఘాట్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.23.5 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీజీఎంలు బ్రజేశ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వినోద్, కంటోన్మెంట్ వాటర్ వర్క్ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్..



జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో బన్సీలాల్ పేట్ లోని పలు బస్తీల్లో మాస్ ఫాగింగ్ ఆపరేషన్ నిర్వహించారు. రెండు వాహనాలు, 8 మినీ ఫాగింగ్ యంత్రాలతో ఒకేసారి ఒకేరోజు అన్ని బస్తీల్లో ఫాగింగ్ చేసినట్లు సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ తెలిపారు. బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ హేమలత, జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ ఎస్ఈ దుర్గాప్రసాద్, ఏఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఎఫ్ఏ, ఫీల్డ్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. – బన్సీలాల్ పేట్, మే 24

- **చిక్కడపల్లి :** దోమల నివారణకు ప్రతిరోజు ఫాగింగ్ చేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు.శనివారం మోస్కిటోఫాగ్ స్పెషల్ డ్రైవ్, పిన్ పాయింట్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో వినయ్ కుమార్, ఫాగ్ స్ప్రే సూపర్‌వైజర్ మహేశ్ , తదితరులు పాల్గొన్నారు




దోమల నివారణ చర్యల్లో భాగంగా శనివారం సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలోని బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో, బస్తీల్లో ఫాగింగ్ చేపట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శైలజ , జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఎంటమాలజీ ఏఈ సునీత, సూపర్‌వైజర్ యూనస్ పాల్గొన్నారు. – సికింద్రాబాద్, మే 24



మెట్టుగూడ డివిజన్ పరిధిలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించారు. దీనిని స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత పరిశీలించారు. – అడ్డగుట్ట, మే 26

## ప్రమాద బీమా చెక్కు అందజేత

బొల్లారం, మే 24: ప్రమాద బీమా పేద కార్యకర్తలకు ఎంతగానో దోహదపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం న్యూ బోయిన్‌పల్లిలోని కార్యాలయంలో ఇటీవల బీఆర్ఎస్ మహిళా కార్యకర్త కడెం పావని ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో మంజూరైన ఇన్సూరెన్స్ రూ.రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును కడెం పావని కుటుంబ సభ్యులకు అందజేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మీనా భాస్కర్, శంకర్, సాయి కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

మారేడ్ పల్లి, మే 24: రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. బేగంపేట పాటిగడ్డ ప్రాంతానికి చెందిన ఎస్. సత్యంధర్ (48) శనివారం సంజీవయ్య పార్కు రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొట్టింది. దీంతో అతను అక్క డికక్కడే మృతి చెందాడు.

**PUBLIC NOTICE**

All the General Public is hereby informed that our client Sri Khethavath Devender, S/o. K.Shivaram, aged about 40 years, Occ: Govt Teacher, R/o. Flat No.303, Samvai Towers, New Narayanaguda, Hyderabad-029, hereby giving the following public Notice.

That my client had entered into agreement of sale, intending to purchase the Flat No.203, Samvai Towers, Admeasuring 740 Sq Ft, un-divided share of 42 Sq Yds, Municipal Door No. 3-6-694/1, Situated at New Narayanaguda, Hyderabad-029, from Sri Medam Aravind Babu, S/o. Late Medam Pandu, R/o. Flat No.303, The Legend Apartments, Street No.15, Himayathnagar, Hyderabad-029, who is absolute owner and possessor of the schedule property by virtue of Registered sale Deed Document No. 814/1998, dt.6.4.1998 and paid part sale consideration.

The General public hereby cautioned that not to enter into any transaction with above vender or enter in to any transaction by any party in this regard shall became illegal, If any one has any interest, claims or objections over the property, they may kindly be to appear or contact with documents under signed within 7 days, from the date of this Public notice or in default, later shall not be entertained and my client shall get the property registered in his favour by paying total Sale consideration.

**Y.VENUGOPAL, Advocates**
O/o. H.No. 1-6-227/8/1, Ramnagar, Hyderabad-020, **Cell No. 9849275336.**

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
**I.A.No. 02 OF 2024**
**IN**
**W.P. No. 14314 OF 2024**
**BETWEEN:**

1. Jythuwada @ Jaithwala Shankar, S/o. Late J.Ramakistaiah Age: 66 Years, R/o. H.No. 6-401, Manikya Nagar, Chintal, HMT Road, Quthbullapur, Hyderabad-500054.
2. Jythuwada @ Jaithwala Rajesh S/o. J.Shankar, Age: 42 Years, R/o.H.No. 6-401, Manikya Nagar, Chintal, HMT Road, Quthbullapur, Hyderabad-500054.
3. Jythuwada @ Jaithwala Ramu S/o. J.Shankar, Age: 38 Years, R/o.H.No.6-401, Manikya Nagar, Chintal, HMT Road, Quthbullapur, Hyderabad-500054. ...PETITIONERS

AND

The State of Telangana Rep. by its Principal Secretary Department of Revenue Secretariat, Hyderabad and others.

1. A.Aruna Prabha, W/o.Narsing Rao (R31), Aged: Major, Occ:House wife, R/o.1-1-125, Meena Hospital, Tukaram Gate, Lalaguda, Secunderabad.
2. P.Amrutha Prabha, D/o.Vivekananda (R32), Aged: Major, Occ: Household, R/o. 43/51-A, Behind Mahankali Kaman, Safilguda, Secunderabad.
3. Ravuri Steven Jaideep, S/o. Ravuri Aseervadam (R40), Aged about: 54 Years, Occ: Business, R/o.H.No.16-1-283, Beside Silver Drop School, Saidabad. Hyderabad-500059. ...RESPONDENTS

The above Case was filed by Jythuwada @ Jaithwala Shankar S/o. Late J.Ramakistaiah Age: 66 years, R/o.H.No.6-401, Manikya Nagar, Chintal, HMT Road, Quthbullapur, Hyderabad-500054 and ethers. In the Hon'ble High Court for the State of Telangana against above Respondents in respect of land of Ac.5.22 gts., in Sy.No.361 and its sub divisions, Gundla Pochampally Village, Medchal Mandal, Medchal-Malkajgiri District despite the Judgment in O.S.No.743/2009, Dt.25-07-2019 on the file of V Addl., District & Sessions Judge, R.R. District, L.B. Nagar. Though, the notice was ordered twice and I tried to get the notice served on respondents. The same is unserved and the Hon'ble Court permitted me give a paper publication and the same will be considered as a substitute proof of service of Notice. Hence the above named Respondents in W.P No. 14314 of 2024 are hereby requested to take notice of the hearing in W.P No. 14314 of 2024, which is next posted on 25-06-2025.

**Sd/- VEDULA CHITRALEKHA, Advocate**
Room No.404, 4th Floor, Blue Hope Apartments, Tilak Road, Abids, Hyderabad-500001.